रजिस्ट्री सं. डि २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

मूल्य : ५.०० रुपये
Price Rs. 5.00 Paise.
మూల్యము రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది

सं. २ नई दिल्ली गुरुवार ४ जुलै 1991/१३ आषाढ १९१३ शक खंड ६
No. 2 New Delhi Thursday 4th July, 1991/13th Ashadh, 1913 Saka Vol.-6
సంఖ్య 2 న్యూఢిల్లీ గురువారము 4 జూలై, 1991/13 ఆషాఢ, 1913 శక సంపుటము-6

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 26th March, 1990/5 Chaitra 1912 Saka

The Translations in Telugu of the following, namely:-

(1) The Provincial Small Cause Courts Act, 1887 (Act 9 of 1887), (2) The Arbitration Act, 1940 (Act 10 of 1940), (3) The Prevention of Food Adulteration Act, 1954 (Act 37 of 1954), (4) The Indian Partnership Act, 1932 (Act 9 of 1932), (5) The Railway Property (Unlawful Possession) Act, 1966 (Act 29 of 1966) and (6) The Transfer of Property Act, 1882 (Act 4 of 1882) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative Texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయ పాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

న్యూ ఢిల్లీ, 26 మార్చి, 1990/5 చైత్ర 1912 శక

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) ప్రొవిన్షల్ స్మాల్ కాజ్ కోర్టుల యాక్టు, 1887 (1887లోని 9వ చట్టము), (2) ఆర్బిట్రేషన్ యాక్టు, 1940 (1940లోని 10వ చట్టము), (3) ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్టరేషన్ యాక్టు, 1954 (1954లోని 37వ చట్టము), (4) ఇండియన్ పార్ట్నర్ షిప్ యాక్టు, 1932 (1932లోని 9వ చట్టము), (5) రైల్వే ప్రాపర్టీ (అన్ లాఫుల్ పొజెషన్) యాక్టు, 1966 (1966లోని 29వ చట్టము) మరియు (6) ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్టు,

1882 (1882లోని 4వ చట్టము) లయొక్క తెలుగు అనువాదములు, రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదము లోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావింప వలెను.

# ప్రొవిన్షల్ లఘు వ్యాజ్య న్యాయస్థానముల చట్టము, 1887.

## 1887 లోని 9వ చట్టము.

(24 ఫిబ్రవరి, 1887)

ప్రెసిడెన్సీ పట్టణముల వెలుపల స్థాపింపబడిన లఘు వ్యాజ్య న్యాయస్థానములకు సంబంధించిన శాసనమును ఏకీకరించి, సవరించుటకైన చట్టము.

బెంగాలులోని ఫోర్టు విలియమ్‌లోను, మద్రాసులోను, బొంబాయిలోను గల ఉన్నత న్యాయస్థానములకు తత్సమయమున గల సాధారణ ఆరంభిక సివిలు అధికారితా స్థానిక హద్దులకు వెలుపల స్థాపించబడిన లఘు వ్యాజ్య న్యాయస్థానములకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుట ఉపయుక్తమైనందున, ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:

## అధ్యాయము – I

## ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ప్రొవిన్షల్ లఘు వ్యాజ్య న్యాయస్థానముల చట్టము, నామము, విస్తరణ ప్రారంభము.
1887 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము 'బీ' భాగము రాజ్యములలో చేరి యున్న రాజ్యక్షేత్రములు మినహా యావద్భారత దేశమునకు విస్తరించును, మరియు

(3) ఇది 1887, జూలై మొదటి దినమున అమలులోనికి వచ్చును.

2. x x x x x x x x x x

3. ఈ చట్టములోనిదేదియు— వ్యావృత్తులు.

(ఏ) ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము వేయబడిన ఏదేని దావాలో ఈయబడిన డిక్రీకి పూర్వపు, లేక తరువాతి ఏ చర్యలకైనను; లేక

(బీ) సివిలు స్వభావపువగు ఋణములు, లేక ఇతర క్లెయిములకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద ఒక మేజిస్ట్రేటు యొక్క, లేక మద్రాసు కోడు నిబంధనల క్రింద గ్రామ మున్సిఫ్‌ల లేదా గ్రామ పంచాయతీల యొక్క, లేక దక్కను వ్యవసాయదారుల పరిహార చట్టము, 1879 క్రింద గ్రామ మున్సిఫ్‌ల యొక్క అధికారితకు; లేక 1879 లోని 17వ చట్టము

(సీ) సివిలు ప్రక్రియా స్మృతి కానట్టి ఏదేని స్థానిక శాసనమునకు లేక ఏదేని ప్రత్యేక శాసనమునకు; 1882 లోని 14వ చట్టము

భంగము కలిగించునదిగ అన్వయింపబడరాదు.

4. ఈ చట్టములో, విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్య మేదేని ఉన్ననే తప్ప, "లఘు వ్యాజ్య న్యాయస్థానము" అనగా ఈ చట్టము క్రింద ఏర్పాటు నిర్వచనము.

చేయబడిన లఘు వ్యాజ్య న్యాయస్థానము అని అర్థము, మరియు ఈ పదబంధ పరిధిలో అట్టి ఏ న్యాయస్థానమునందైనను ఈ చట్టము క్రింద అధికారితను వినియోగించుచున్న వ్యక్తి ఎవరైనను చేరియుండును.

## అధ్యాయము – 2

## లఘు వ్యాజ్య న్యాయస్థానముల ఏర్పాటు

లఘు వ్యాజ్య న్యాయస్థానముల స్థాపన.

5. (1) ప్రెసిడెన్సీ పట్టణములో స్థాపించబడిన ఉన్నత న్యాయస్థానమునకు తత్సమయమున గల సాధారణ ఆరంభిక సివిలు అధికారితా స్థానిక హద్దులకు వెలుపల, రాజ్య ప్రభుత్వము తన పరిపాలన క్రింద గల రాజ్య క్షేత్రములలో ఏ స్థలము నందైనను లఘు వ్యాజ్య న్యాయస్థానమును వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా స్థాపించవచ్చును.

(2) లఘు వ్యాజ్య న్యాయస్థానపు అధికారితా స్థానిక హద్దులు రాజ్య ప్రభుత్వము నిశ్చయించునట్లుగా ఉండును, మరియు ఆ హద్దులలో రాజ్య ప్రభుత్వము నియతముచేయునట్టి స్థలములో, లేక స్థలములలో ఆ న్యాయస్థానము సమావేశము కావచ్చును.

న్యాయాధీశుడు.

6. లఘు వ్యాజ్య న్యాయస్థానమును స్థాపించినప్పుడు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా ఆ న్యాయస్థానమునకు ఒక న్యాయాధీశుణ్ని నియమించవలెను:

అయితే, రాజ్య ప్రభుత్వ ఆదేశమును బట్టి ఒకే వ్యక్తి అట్టి ఒక న్యాయస్థానముకే గాక, అట్టి మరికొన్ని న్యాయస్థానములకు కూడ న్యాయాధీశుడుగా వుండును.

కొన్ని పరిస్థితులలో ఉపవేశనముల వేళలను నియతము చేయుట.

7. (1) అట్టి రెండు, లేక అంతకంటె ఎక్కువ న్యాయస్థానములకు న్యాయాధీశుడుగా ఉన్నట్టి న్యాయాధీశుడు, తాను న్యాయాధీశుడుగా వున్నట్టి ఆయా న్యాయస్థానములలో తాను ఏయే వేళలలో ఉపవేశనమగునో ఆయావేళలను జిల్లా న్యాయస్థానపు మంజూరీతో, నియతము చేయవచ్చును.

(2) ఆ పని వేళలను గూర్చిన నోటీసును, ఉన్నత న్యాయస్థానము ఆయా సమయములందు ఆదేశించునట్టి రీతిలో ప్రచురించవలెను.

అదనపు న్యాయాధీశులు.

8. (1) రాజ్య ప్రభుత్వ ఆదేశమును బట్టి, లఘు వ్యాజ్య న్యాయస్థానమునకు, లేక అట్టి న్యాయస్థానములలో రెండు, లేక అంతకు మించిన న్యాయస్థానములకు అదనపు న్యాయాధీశులను వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా నియమించ వచ్చును.

(2) అదనపు న్యాయాధీశుడు, న్యాయస్థానము యొక్క, లేక న్యాయస్థానముల యొక్క న్యాయాధీశుని కృత్యములలో తనకు ఆ న్యాయాధీశుడు అప్పగించునట్టి వాటిని నిర్వహించవలెను, అట్టి కృత్యములను నిర్వహించుటలో ఆ న్యాయాధీశునకు గల అధికారములనే వినియోగించవలెను.

(3) న్యాయాధీశుడు అదనపు న్యాయాధీశుని సమక్షమున నడుచుచున్న ఏ వ్యవహారమునైనను అతని వద్ద నుండి ఉపసంహరించ వచ్చును.

(4) న్యాయాధీశుడు హాజరులో లేనప్పుడు ఆ న్యాయాధీశుని కృత్యముల నన్నింటినైనను, లేక వాటిలో వేటినైనను సీనియరు అదనపు న్యాయాధీశుడు నిర్వహించ వచ్చును.

9. x x x x x x x x x

న్యాయాధీశులు ఒక న్యాయపీఠముగ ఉపవేశనము కావలెనని కోరుటకు అధికారము.

10. రాజ్య ప్రభుత్వము, ఉన్నత న్యాయస్థానముతో సంప్రదించిన తరువాత, ఇద్దరు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, లఘు వ్యాజ్య న్యాయస్థానముచే సంజ్ఞానము చేయబడదగినవైయుండి ఆ ఉత్తరువులో వివరింపబడినట్టి వర్గమునకు లేక వర్గములకు చెందిన దావాలను లేదా దరఖాస్తులను విచారణ చేయుటకై, లఘు వ్యాజ్య న్యాయస్థానముల న్యాయధీశులు ఇరువురు గాని, లఘు వ్యాజ్య న్యాయస్థానపు న్యాయాధీశుడును అదనపు న్యాయాధీశుడును కలిసిగాని, ఉపవేశనము కావలెనని ఆదేశించవచ్చును.

న్యాయపీఠముచే ఆకర్ణింపబడిన కేసులో నిర్ణయము.

11. (1) పై కడపటి పరిచ్ఛేదము క్రింద కలిసి ఉపవేశనములోవున్న ఇరువురు న్యాయాధీశుల మధ్య, లేక న్యాయాధీశుడు మరియు అదనపు న్యాయాధీశుల మధ్య, శాసనిక ప్రశ్నను లేదా శాసనము వలె అమలు కలిగిన వాడుకను గురించిగాని, ఆ కేసు గుణాగుణములు ఆధారపడినపుడు ఆ దస్తావేజును అన్వయించుటపై ఆ కేసు గుణాగుణములు ఆధారపడినపుడు ఆ దస్తావేజును అన్వయించుటలో గాని అభిప్రాయభేదమేర్పడినచో, వారు కేసుకు సంబంధించిన సంగతులను తెలుపుచు, ఏ అంశముపై వారికి అభిప్రాయ భేదము ఏర్పడినదో ఆ అంశమును వివరించుచు, ఆ విషయమును ఉన్నత న్యాయస్థాన నిర్ణయమునకు నిర్దేశించవలెను, సివిలు ప్రక్రియా స్మృతిలోని 46వ అధ్యాయము యొక్క నిబంధనలు ఆ నిర్దేశమునకు వర్తించును.

1882 లోని 14వ చట్టము.

(2) ఉపపరిచ్ఛేదము (1) లో నిర్దిష్టపరచబడిన విషయము కానట్టి ఏదేని యితర విషయముపై వారికి అభిప్రాయభేదమేర్పడినచో, లఘు వ్యాజ్య న్యాయస్థాన న్యాయధీశుడుగా నియమింపబడిన తేదీని బట్టి వారిలో సీనియరు అయిన న్యాయాధీశుని అభిప్రాయము, లేక వారిలో ఒకరు అదనపు న్యాయాధీశులైనచో, అతనితో ఉపవిష్టుడైన న్యాయాధీశుని అభిప్రాయము అనుసరణీయమై యుండును.

(3) ఉపపరిచ్ఛేదము (2) నిమిత్తము, శాశ్వతముగా నియమింపబడిన న్యాయాధీశుడు కార్యకారి న్యాయాధీశునికి సీనియరు అయినట్లు భావించవలెను.

రిజిస్ట్రారు.

12. (1) లఘు వ్యాజ్య న్యాయస్థానమునకు ఆ న్యాయస్థానపు రిజిస్ట్రారు అనబడు ఒక అధికారిని నియమింప వచ్చును.

(2) రిజిస్ట్రారు నియమింపబడిన యెడల, అతడు న్యాయస్థానపు ముఖ్య అనుసచివీయ అధికారిగా వుండును.

(3) న్యాయస్థానపు అధికారితా స్థానిక హద్దులలో ఇరవై రూపాయల విలువకు మించని దావాల విచారణకై లఘు వ్యాజ్య న్యాయస్థానపు న్యాయాధీశునికి గల అధికారితను, రాజ్య ప్రభుత్వము వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా రిజిస్ట్రారుకు ప్రదత్తము చేయవచ్చును.

(4) రిజిస్ట్రారు సంజ్ఞానము చేయదగిన దావాలలో, అతనిని న్యాయాధీశుడు సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా విచారించ వలసినదని ఆదేశించునట్టి వాటిని విచారణ చేయవలెను.

13. x x x x x x x

అనుసచివీయ అధికారుల కర్తవ్యములు.

14. (1) లఘు వ్యాజ్య న్యాయస్థానపు అనుసచివీయ అధికారులు, తమలో ఎవరికైనను విధింపబడినవిగా లేక విధింపబడదగినవిగా ఈ చట్టములో గాని, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర అనుశాసనములో గాని పేర్కొనబడిన ఏవేని కర్తవ్యములకు అదనముగ, నిర్వహించవలసినదిగా న్యాయాధీశుడు ఆదేశించునట్టి అనుసచివీయ స్వభావముగల కర్తవ్యములను నిర్వహించవలెను.

(2) లఘు వ్యాజ్య న్యాయస్థానపు అనుసచివేయ అధికారులకు ఉన్నత న్యాయస్థానము తాను సబబని తలచునట్టి అధికారములను ప్రదత్తము చేయుటకు, అట్టి కర్తవ్యములను విధించుటకు, ఆ అధికారములను వినియోగించవలసినట్టియు, ఆ కర్తవ్యములను నిర్వహించవలసినట్టియు పద్ధతిని క్రమబద్ధపరచుటకు, ఈ చట్టమునకును, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనమునకును అనుగుణముగ నియమములు చేయవచ్చును.

## అధ్యాయము – 3

## లఘు వ్యాజ్య న్యాయస్థానముల అధికారిత

లఘు వ్యాజ్య న్యాయస్థానములచే దావాల సంజ్ఞానము.

15. (1) లఘు వ్యాజ్య న్యాయస్థానము సంజ్ఞానము చేయరానివని మినహాయింపబడినవిగా రెండవ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన దావాలను, లఘు వ్యాజ్య న్యాయస్థానము సంజ్ఞానము చేయరాదు.

(2) ఈ అనుసూచిలో నిర్దిష్టపరచబడిన మినహాయింపులకును, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర అనుశాసనములోని నిబంధనలకును లోబడి, సివిలు స్వభావము కలిగి ఐదువందల రూపాయల విలువకు మించనట్టి దావాలన్నియు లఘు వ్యాజ్య న్యాయస్థానము సంజ్ఞానము చేయదగినవై యుండును.

(3) పైన చెప్పబడిన దానికి లోబడి, రాజ్య ప్రభుత్వము వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, ఆ ఉత్తరువులో పేర్కొనబడిన లఘు వ్యాజ్య న్యాయస్థానముచే, సివిలు స్వభావము గలిగి వెయ్యి రూపాయల విలువకు మించనట్టి దావాలన్నియు సంజ్ఞానము చేయబడదగి యుండునని ఆదేశించ వచ్చును.

లఘు వ్యాజ్య న్యాయస్థానముల అనన్య అధికారిత.

16. ఈ చట్టము ద్వారా గాని, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర అనుశాసనముద్వారా గాని అభివ్యక్తముగా నిబంధన చేయబడినట్లు తప్ప, లఘు వ్యాజ్య న్యాయస్థానముచే సంజ్ఞానము చేయబడదగిన దావాను, ఆ దావా దేనిచే విచారణ చేయబడదగి యున్నదో ఆ లఘు వ్యాజ్య న్యాయస్థానపు అధికారిత యొక్క స్థానిక హద్దులలో అధికారితను కలిగియున్న ఏ యితర న్యాయస్థానమైనను విచారణ చేయరాదు.

## అధ్యాయము – 4

## పద్ధతి మరియు ప్రక్రియ

సివిలు ప్రక్రియా స్మృతియొక్క వర్తింపు.

1908 లోని 5వ చట్టము

17. (1) సివిలు ప్రక్రియా స్మృతి, 1908 లో గాని, ఈ చట్టము లో గాని నిబంధనలు వేరు విధముగా ఉన్నంతమేరకు తప్ప, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 లో విహితపరచబడిన ప్రక్రియయే, లఘు వ్యాజ్య న్యాయస్థానముచే సంజ్ఞానము చేయబడదగిన దావాలన్నింటిలోను, అట్టి దావాలనుండి ఉత్పన్నమగు చర్యలన్నింటిలోను, ఆ న్యాయస్థానము అనుసరించవలసిన ప్రక్రియయై యుండును:

అయితే, ఏక పక్షముగా ఈయబడిన డిక్రీని త్రోసిపుచ్చవలెనను ఉత్తరువునుకోరు, లేక తీర్పును పునర్విలోకనము చేయవలెనని కోరు దరఖాస్తుదారు దరఖాస్తును సమర్పించు సమయమున, డిక్రీ క్రింద గాని, తీర్పును పురస్కరించుకొని గాని తాను ఈయవలసిన మొత్తమును న్యాయస్థానములో డిపాజిటు చేయవలెను, లేదా ఈ విషయమున ఇదివరకు పెట్టిన దరఖాస్తుపై డిక్రీని నిర్వర్తించుటకు గాని, తీర్పును

పాటించుటకు గాని న్యాయస్థానము ఆదేశించియుండిన విధముగా ప్రతిభూతిని ఈయవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) కి గల వినాయింపు క్రింద ఒక వ్యక్తి హామీదారుగ బాధ్యుడై యుండిన యెడల, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క 145వ పరిచ్ఛేదములో నిబంధింపబడిన రీతిగా ఆ ప్రతిభూతిని రాబట్టుకొనవచ్చును. 1908 లోని 5వ చట్టము.

18. (1) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) మరియు (4) క్రింద రిజిస్ట్రారు సంజ్ఞానము చేయదగిన దావాలను రిజిస్ట్రారు అన్ని విషయములలోను న్యాయాధీశుడు దావాలను విచారణ జరిపెడిరీతిగానే విచారణ జరుపవలెను మరియు అందు ఈయబడిన డిక్రీలను న్యాయాధీశుడు అమలు జరిపెడి రీతిగానే అమలు జరుపవలెను. రిజిస్ట్రారు దావాలను విచారణ చేయుట.

(2) రిజిస్ట్రారు యొక్క ఫైలులో ఉండి నడచుచున్న ఏదేని దావాను లేక ఇతర చర్యను న్యాయాధీశుడు తన ఫైలుకు బదిలీ చేసికొనవచ్చును, లేక అదనపు న్యాయాధీశుడు నియమింపబడి యుండినచో అతని ఫైలుకు బదిలీ చేయవచ్చును.

19. (1) లఘు వ్యాజ్య న్యాయస్థానపు న్యాయాధీశుడు హాజరులో లేకుండి అదనపు న్యాయాధీశుడు నియమింపబడకుండినప్పుడు, లేదా నియమింపబడియుండియు అతడు కూడ హాజరులో లేనప్పుడు, రిజిస్ట్రారు దావా పత్రమును స్వీకరించవచ్చును, లేక న్యాయాధీశుడు ఏ కారణముపై దావా పత్రమును వాపసు చేయవచ్చునో, లేదా త్రోసివేయవచ్చునో అట్టి ఏదేని కారణమును బట్టి దానిని వాపసు చేయవచ్చును, లేక త్రోసి వేయవచ్చును. రిజిస్ట్రారు దావా పత్రములను స్వీకరించుట, వాపసు చేయుట మరియు త్రోసి వేయుట.

(2) న్యాయాధీశుడు తనకు తానుగా గాని, పక్షకారు పెట్టుకొన్న దరఖాస్తుపై గాని, రిజిస్ట్రారు స్వీకరించిన దావా పత్రమును వాపసు చేయవచ్చును, లేక త్రోసివేయవచ్చును, లేక అతడు వాపసు చేసిన, లేక త్రోసివేసిన దావా పత్రమును స్వీకరించవచ్చును:

అయితే, ఒక పక్షకారు ఈ ఉపపరిచ్ఛేదము క్రింద దావా పత్రమును వాపసు చేయవలెనని గాని, త్రోసివేయవలెనని గాని, స్వీకరించవలెనని గాని దరఖాస్తు పెట్టియుండి, అతని ఆ దరఖాస్తు, రిజిస్ట్రారు దావా పత్రమును స్వీకరించిన, లేక వాపసు చేసిన, లేక త్రోసివేసిన తేదీ తరువాత న్యాయాధీశుని యొక్క మొదటి ఉపవేశనమునందు పెట్టబడనియెడల, ఆ ఉపవేశనమునందు దరఖాస్తు పెట్టకపోవుటకు తగినంత కారణమున్నదని దరఖాస్తుదారు న్యాయాధీశుని తృప్తి పరచిననే తప్ప, న్యాయాధీశుడు ఆ దరఖాస్తును కొట్టివేయవలెను.

20. (1) దావా ఆకర్ణనకొరకు నియతము చేయబడిన తేదీకి పూర్వము ప్రతివాది గాని, ఆ విషయమై తగురీతిగా ప్రాధికారముపొందిన అతని ఏజెంటు గాని రిజిస్ట్రారు సమక్షమున హాజరై వాది యొక్క క్లెయిమును ఒప్పుకొనినచో, న్యాయాధీశుడు హాజరులో లేకుండి, అదనపు న్యాయాధీశుడు నియమింపబడకుండినచో, లేక నియమింపబడి యుండియు అతడు కూడ హాజరులో లేనిచో, రిజిస్ట్రారు ప్రతివాదిపై ఆ ఒప్పుకోలునుబట్టి డిక్రీని ఈయవచ్చును. ఆ డిక్రీ న్యాయాధీశునిచే ఈయబడిన డిక్రీ వలె ప్రభావము కలిగియుండును. ప్రతివాది (క్లెయిమును) ఒప్పుకొనినపుడు రిజిస్ట్రారు డిక్రీల నిచ్చుట.

(2) రిజిస్ట్రారుచే ఉపపరిచ్ఛేదము (1) క్రింద డిక్రీ ఈయబడిన యెడల, న్యాయాధీశుడు ఆ డిక్రీని తానే ఇచ్చి యుండిన ఎట్లో అట్లే, అవే షరతులపైనను అవే ఆధారములపైనను మరియు అదే రీతిలోను ఆ తీర్పును పునర్విలోకనము చేయుట కొరకు పెట్టుకొనబడిన దరఖాస్తును మంజూరు చేసి దావాను పునరాకర్ణించ వచ్చును.

21. (1) న్యాయాధీశుడు హాజరులో లేకుండి, అదనపు న్యాయాధీశుడు నియమింపబడకుండినచో, లేక నియమింపబడి యుండియు అతడు కూడ హాజరులో రిజిస్ట్రారు డిక్రీలను అమలుపరచుట.

లేనిచో, రిజిస్ట్రారు న్యాయాధీశుని నుండి గాని, అదనపు న్యాయాధీశునిచే ఈయబడిన డిక్రీల, లేక ఉత్తరువుల విషయమున అదనపు న్యాయాధీశుని నుండి గాని పొందియుండిన అనుదేశములకు లోబడి, తాను రిజిస్ట్రారుగా ఉన్న న్యాయస్థానముచే ఈయబడిన, లేదా ఆ న్యాయస్థానమునకు అమలుచేయుటకై పంపబడిన డిక్రీలను, ఉత్తరువులను, అమలుపరచుటకై పెట్టుకొనబడిన దరఖాస్తులకు సంబంధించి ఈ చట్టము క్రింద న్యాయాధీశుడు చేయగలట్టి ఉత్తరువులను వేటినైనను చేయవచ్చును.

(2) ఏ డిక్రీ, లేక ఉత్తరువు యొక్క అమలునుగూర్చి రిజిస్ట్రారు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు చేసియుండెనో ఆ డిక్రీ, లేక ఉత్తరువుకు సంబంధించి న్యాయాధీశునిచే లేక అదనపు న్యాయాధీశునిచే స్వయముగా ఏ డిక్రీ, లేక ఉత్తరువు ఈయబడి యుండినదో మరియు వేటిని గూర్చి ఈ ఉపపరిచ్ఛేదము క్రింద న్యాయాధీశుడు చర్యలను గైకొని యుండలేదో ఆ డిక్రీ, లేక ఉత్తరువుకు సంబంధించి అదనపు న్యాయాధీశుడు తనకు తానుగా గాని, రిజిస్ట్రారు చేసిన ఉత్తరువు తేదీనుండి, లేక ఆ ఉత్తరువును పురస్కరించుకొని జారీ చేయబడిన ఏదేని ఆదేశికను అమలుపరచిన తేదీనుండి పదిహేను దినముల లోపల పక్షకారు పెట్టుకొనిన దరఖాస్తుపైగాని, ఆ ఉత్తరువును విపర్యస్తము చేయవచ్చును, లేక మార్పు చేయవచ్చును.

1877 లోని 15వ చట్టము.

(3) ఉపపరిచ్ఛేదము (2) లో పేర్కొనబడిన పదిహేను దినముల కాలావధిని, పక్షకారు పెట్టుకొనిన దరఖాస్తు, తీర్పును పునర్విలోకనము చేయుట కొరకైనదైనచో ఎట్లో అట్లే భారత కాలపరిమితి చట్టము, 1877 యొక్క నిబంధనల ప్రకారము సంగణన చేయవలెను.

ముఖ్య అనుసచివీయ అధికారి కేసులను వాయిదా వేయుట.

22. లఘు వ్యాజ్య న్యాయస్థానపు న్యాయాధీశుడు హాజరులో లేకుండి, అదనపు న్యాయాధీశుడు నియమింపబడియుండనప్పుడు, లేక నియమింపబడి యుండియు అతడు కూడా హాజరులో లేనప్పుడు, న్యాయస్థానపు రిజిస్ట్రారు గాని ఇతర ముఖ్య అనుసచివీయ అధికారి గాని, ఏదేని దావా, లేక ఇతర చర్యయొక్క ఆకర్ణనను వాయిదా వేయుటను గూర్చి న్యాయస్థానమునకు గల అధికారమును అయా సమయములందు వినియోగించుచు, ఆ దావా, లేక చర్యను గూర్చి తదుపరి ఆకర్ణనకొరకు తేదీని నియతము చేయవచ్చును.

హక్కు మూలమును గూర్చిన ప్రశ్నలతో కూడియున్న దావాలలోని దావా పత్రములను వాపసు చేయుట.

23. (1) ఈ చట్టములోని పై భాగములో ఏమి యున్నప్పటికిని, వాదియొక్క హక్కు మరియు లఘు వ్యాజ్య న్యాయస్థానములో అతడు క్లెయిము చేసిన పరిహారము, ప్రతివాదికి హక్కు మూలము గలదని గాని లేదని గాని, అట్టి న్యాయస్థానము అంతిమముగా నిర్ధారణ చేయజాలని ఇతర హక్కు మూలము గలదని గాని లేదని గాని రుజువు చేయుటపై ఆధారపడియున్నప్పుడు, న్యాయస్థానము, ఆ హక్కు మూలమును నిర్ధారణ చేయుటకై అధికారితగల న్యాయస్థానమునకు దావా పత్రమును సమర్పించుటకై ఆ దావా పత్రమును, చర్యలు ఏ దశలో ఉన్నప్పటికిని, వాపసు చేయవచ్చును.

1882 లోని 14వ చట్టము.

1877 లోని 15వ చట్టము.

(2) న్యాయస్థానము ఉపపరిచ్ఛేదము (1) క్రింద దావా పత్రమును వాపసు చేసినప్పుడు, అది సివిలు ప్రక్రియా స్మృతి, 1882 యొక్క 57వ పరిచ్ఛేదపు రెండవ పేరాలోని నిబంధనలను పాటించవలెను, ఖర్చులను గూర్చి న్యాయసంగతమని తాను భావించునట్టి ఉత్తరువును చేయవలెను. భారత కాలపరిమితి చట్టము, 1877 నిమిత్తము, అధికారిత లోపించుట వంటి కారణము వలన న్యాయస్థానము ఆ దావాను గ్రహింపజాలకుండెనని భావించవలెను.

లఘు వ్యాజ్య న్యాయస్థానముల యొక్క కొన్ని ఉత్తరువులపై అపీళ్లు.

1908 లోని 5వ చట్టము.

24. సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క 104 వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎఫ్ ఎఫ్) లేక ఖండము (హెచ్) లో నిర్దిష్ట పరచిన ఉత్తరువు లఘు వ్యాజ్య న్యాయస్థానముచే చేయబడినదైనయెడల, ఆ పరిచ్ఛేదము క్రింద అట్టి ఉత్తరువుపై ఏ ఆధారముపై అపీలు ఉండునో అట్టి ఏ ఆధారముపైనైనను అట్టి ఉత్తరువుపై జిల్లా న్యాయస్థానమునకు అపీలు ఉండును.

25. లఘు వ్యాజ్య న్యాయస్థానముచే నిర్ణయింపబడిన ఏదేని కేసులో ఈయబడిన డిక్రీ, లేక ఉత్తరువు శాసనానుసారముగ ఉన్నదని రూఢి చేసుకొను నిమిత్తము ఉన్నత న్యాయస్థానము ఆ కేసును తెప్పించి దానికి సంబంధించి తాను సబబని తలచునట్టి ఉత్తరువును చేయవచ్చును. లఘు వ్యాజ్య న్యాయస్థానముల డిక్రీలు మరియు ఉత్తరువుల పునరీక్షణ.

26. x x x x x x x x

27. ఈ చట్టములోని పై నిబంధనల క్రింద లఘు వ్యాజ్య న్యాయస్థానముచే ఈయబడిన డిక్రీ, లేక ఉత్తరువు, ఈ చట్టము ద్వారా నిబంధన చేయబడినట్లు తప్ప, అంతిమమైనదై యుండును. డిక్రీలు మరియు ఉత్తరువుల యొక్క అంతిమత.

## అధ్యాయము - 5

## అనుపూరక నిబంధనలు

28. (1) లఘు వ్యాజ్య న్యాయస్థానము జిల్లా న్యాయస్థానము యొక్క పరిపాలనా నియంత్రణకును, ఉన్నత న్యాయస్థానము యొక్క అధీక్షణకును లోబడి యుండును, మరియు అది- లఘు వ్యాజ్య న్యాయస్థానముల యొక్క అధీనస్థత.

(ఏ) ఉన్నత న్యాయస్థానము ఆయా సమయములందు విహితపరచునట్టి రిజిస్టర్లను, పుస్తకములను, లెక్కలను వ్రాసి ఉంచవలెను,

(బీ) జిల్లా న్యాయస్థానము, ఉన్నత న్యాయస్థానము, లేక రాజ్య ప్రభుత్వము అభ్యర్థించిన రికార్డులను, వివరణులను మరియు కథనములను, అట్లు అభ్యర్థించిన ప్రాధికారి ఆదేశించునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను పంపవలెను.

(2) పరిపాలనా నియంత్రణకు సంబంధించి లఘు వ్యాజ్య న్యాయస్థానముతో జిల్లా న్యాయస్థానమునకుండు సంబంధము, రాజ్య ప్రభుత్వ పరిపాలన క్రింద ఉన్న రాజ్య క్షేత్రములలోని ఏ భాగములో లఘు వ్యాజ్య న్యాయస్థానము స్థాపింపబడినదో ఆ భాగములో ఐదువేల రూపాయల విలువగల మూల దావాను విచారణ చేయుటకు సమర్థతగల అతి తక్కువ శ్రేణి సివిలు న్యాయస్థానముతో జిల్లా న్యాయస్థానమునకుండు సంబంధమువంటిదే అయియుండును.

29. రాజ్య ప్రభుత్వముచే విహితపరచబడినట్టి ప్రరూపము మరియు కొలతలు కలిగిన మొహరును లఘు వ్యాజ్య న్యాయస్థానము ఉపయోగించవలెను. మొహరు.

30. రాజ్య ప్రభుత్వము, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా లఘు వ్యాజ్య న్యాయస్థానమును రద్దు చేయవచ్చును. లఘువ్యాజ్య న్యాయస్థానముల రద్దు.

31. (1) లఘు వ్యాజ్య న్యాయస్థానము యొక్క న్యాయాధీశుడుగా ఉన్న, లేక అదనపు న్యాయాధీశుడుగా ఉన్న వ్యక్తిని ఏదేని ఇతర సివిలు న్యాయస్థానపు న్యాయాధీశుడుగా కూడ ఉండునట్లు లేక ఏదేని తరగతి మేజిస్ట్రేటుగా కూడ ఉండునట్లు, లేక ఏదేని ఇతర పట్టికకు పదవిని నిర్వహించునట్లుగా కూడ నియమించుటను నివారించునదిగా ఈ చట్టములోనిదేదియు అన్వయింపబడరాదు. లఘు వ్యాజ్య న్యాయస్థానపు న్యాయాధీశుడిని ఇతర పదవిలో నియమించుటకు గల అధికారపు వ్యాప్తి.

(2) న్యాయాధీశుడుగాని, అదనపు న్యాయాధీశుడుగాని అట్లు నియమింపబడినప్పుడు, అతని న్యాయస్థానము లోని అనుసచివీయ అధికారులు, ఈ విషయమున రాజ్య ప్రభుత్వముచే చేయబడు ఏవేని నియమములకు లోబడి, ఆ ఇతర పదవికి చెందిన కర్తవ్యములను నిర్వహించుటలో అతనికి తోడ్పడుటకై నియమింపబడిన అనుసచివీయ అధికారులైనట్లు, భావింపబడవలెను.

చట్టమును లఘు వ్యాజ్య న్యాయస్థానపు అధికారిత ఒసగబడిన న్యాయస్థానములకు వర్తింపజేయుట.

32. (1) అధ్యాయములు 3 మరియు 4 లలో-

(ఏ) లఘు వ్యాజ్య న్యాయస్థానములు సంజ్ఞానము చేయదగు దావాల స్వభావమునకు,

(బీ) ఆ దావాలకు ఇతర న్యాయస్థానముల అధికారితను వర్తింపకుండ జేయుటకు,

(సీ) లఘు వ్యాజ్య న్యాయస్థానములలోని పద్ధతికి, ప్రక్రియకు,

(డీ) ఆ న్యాయస్థానముల యొక్క కొన్ని ఉత్తరువులపై అపీలుకు మరియు వాటిచే నిర్ణయింపబడిన కేసుల పునరీక్షణకు,

(ఈ) ఈ చట్టపు నిబంధనల ద్వారా ఏర్పరిచిన అపీలుకును, పునరీక్షణకును లోబడి వాటి డిక్రీల మరియు ఉత్తరువుల అంతిమతకు,

సంబంధించి ఉన్నదంతయు, తత్సమయమున అమలునందున్న ఏదేని అనుశాసనము ద్వారా గాని అట్టి అనుశాసనము క్రింద గాని లఘు వ్యాజ్య న్యాయస్థానపు అధికారిత ఒసగబడిన న్యాయస్థానములకు అవి ఆ అధికారితను వినియోగించుటను గూర్చినంతమేరకు వర్తించును.

(2) లఘు వ్యాజ్య న్యాయస్థానపు అధికారిత ఒసగబడిన న్యాయస్థానములకు సంబంధించి, ఉపపరిచ్ఛేదము (1) లోనున్నదేదియు, ఆ న్యాయస్థానములకు అట్టి అధికారిత ఒసగబడిన తేదీకి పూర్వము వాటిలో వేయబడిన దావాలకు గాని, ప్రారంభింపబడిన చర్యలకు గాని వర్తించదు.

ఆ ప్రకారము అధికారిత ఒసగబడిన న్యాయస్థానమునకు రెండు న్యాయస్థానములకు వలె ఈ చట్టమును, స్మృతిని వర్తింపజేయుట.

33. లఘు వ్యాజ్య న్యాయస్థానపు అధికారిత ఒసగబడిన న్యాయస్థానము ఆ అధికారితను వినియోగించు విషయమునను అదే న్యాయస్థానము లఘు వ్యాజ్య న్యాయస్థానముచే సంజ్ఞానము చేయబడదగనివై, సివిలు స్వభావముగల దావాలలో తన అధికారితను వినియోగించు విషయమునను ఈ చట్టము నిమిత్తమై మరియు సివిలు ప్రక్రియా స్మృతి నిమిత్తమై వేరువేరు న్యాయస్థానములుగా భావింపబడవలెను.

1882 లోని 14వ చట్టము.

అట్లు వర్తింప జేయబడినప్పుడు స్మృతిలో మార్పు.

34. పై కడపటి రెండు పరిచ్ఛేదములలో ఏమి యున్నప్పటికిని-

(ఏ) లఘు వ్యాజ్య న్యాయస్థానపు అధికారిత ఒసగబడిన న్యాయస్థానము ఆ అధికారితను వినియోగించుటలో, లఘు వ్యాజ్య న్యాయస్థానముచే సంజ్ఞానము చేయబడదగనివై, సివిలు స్వభావముగల దావాలలో అధికారితను కలిగిన న్యాయస్థానముగ డిక్రీని అమలుపరచుటకై తనకే పంపు కొనినప్పుడు, లేక

(బీ) లఘు వ్యాజ్య న్యాయస్థానముచే సంజ్ఞానము చేయబడదగనివై, సివిలు స్వభావముగల దావాలలో తన అధికారితను వినియోగించుచున్న న్యాయస్థానము, లఘు వ్యాజ్య న్యాయస్థానపు అధికారిత ఒసగబడిన న్యాయస్థానముగ డిక్రీని అమలుపరచుటకై తనకే పంపు కొనినప్పుడు,

1882 లోని 14వ చట్టము.

సివిలు ప్రక్రియా స్మృతి, 1882 యొక్క 224వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన దస్తావేజులను పంపవలెనని ఏ కేసులో నైనను న్యాయస్థానము వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా కోరిననే తప్ప, వాటిని డిక్రీతో పంపరాదు.

రద్దయిన న్యాయ స్థానములలోని చర్యల కొనసాగింపు.

35. (1) లఘు వ్యాజ్య న్యాయస్థానముగాని, లఘు వ్యాజ్య న్యాయస్థానపు అధికారిత ఒసగబడిన న్యాయస్థానముగాని ఏ కారణము వలన నైనను ఏదేని కేసుకు సంబంధించి అధికారితను గోల్పోయిన యెడల, ఆ న్యాయస్థానము అధికారితను గోల్పోయి యుండనిచో ఆ న్యాయస్థానములో జరుపబడియుండెడి ఆ కేసుకు సంబంధించిన ఏదేని చర్యను, అది డిక్రీకి పూర్వపుదైనను తరువాతిదైనను ఏ దావాలో

ఆ చర్య ఉత్పన్నమైనదో ఆ దావా వేయవలసినదైయున్నచో ఆ దావాను విచారణ చేయుటకు అధికారితను కలిగియుండెడు న్యాయస్థానములో జరుపవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదములోని దేదియు, లఘు వ్యాజ్య న్యాయస్థానములకు విస్తరించునట్లు సివిలు ప్రక్రియా సంహితి, 1882 లో గాని, తత్సమయమున అమలు నందున్న ఏదేని ఇతర అనుశాసనములో గాని ప్రత్యేక నిబంధన చేయబడిన కేసులకు వర్తించదు. 1882 లోని 14వ చట్టము.

36. x x x x x x x

37. ఈ చట్టమును బట్టి రాజ్య ప్రభుత్వము వ్రాతమూలకముగా చేయవలసి యుండు ఉత్తరువుల నన్నింటిని రాజపత్రములో ప్రచురించవలెను. కొన్ని ఉత్తరువుల ప్రచురణము.

## మొదటి అనుసూచి

x x x x x x x x

## రెండవ అనుసూచి

లఘు వ్యాజ్య న్యాయస్థానము సంజ్ఞానము చేయరానివని మినహాయింపబడిన దావాలు.

(15వ పరిచ్ఛేదము చూడుడు)

(1) కేంద్ర ప్రభుత్వము గాని, సామ్రాట్ ప్రతినిధిగాని, రాజ్య ప్రభుత్వము గాని చేసిన లేక చేసినట్లు తాత్పర్యము నిచ్చు ఏదేని కార్యమునకు, లేక కేంద్ర ప్రభుత్వము లేక సామ్రాట్‌ప్రతినిధి లేక రాజ్య ప్రభుత్వము యొక్క ఉత్తరువును బట్టి చేసిన లేక చేసినట్లు తాత్పర్యమునిచ్చు ఏదేని కార్యమునకు సంబంధించిన దావా;

(2) న్యాయస్థానము గాని, తన పదవినిబట్టి వ్యవహరించుచున్న న్యాయిక అధికారి గాని ఇచ్చిన తీర్పును, లేక ఉత్తరువును అనుసరించి ఎవరేని వ్యక్తి చేసినట్లు తాత్పర్యమునిచ్చు కార్యమునకు సంబంధించిన దావా;

(3) ప్రభుత్వమునకు చెందిన ఎవరేని ఇతర అధికారి తన అధికార హోదాలో గాని, కోర్ట్ ఆఫ్ వార్డ్సుగాని, కోర్ట్ ఆఫ్ వార్డ్సులో తన పదవిని నిర్వహించుచున్న అధికారి గాని, చేసిన లేక చేసినట్లు తాత్పర్యమునిచ్చు కార్యమునకు, లేక ఉత్తరువుకు సంబంధించిన దావా;

(4) స్థిరాస్తి స్వాధీనము కొరకైన లేక అట్టి ఆస్తిలో హితమును రాబట్టు కొనుటకైన దావా;

(5) స్థిరాస్తి పంపకము కొరకైన దావా;

(6) స్థిరాస్తి తాకట్టుదారు ఆ తాకట్టు పురోబంధనమునకై లేక ఆ ఆస్తి విక్రయమునకై వేయు దావా లేదా స్థిరాస్తి తాకట్టుకర్త తాకట్టు విమోచనమునకై వేయు దావా;

(7) స్థిరాస్తి విషయమున భాటకము (రెంటు)ను నిర్ధారణ చేయుటకు, హెచ్చించుటకు, తగ్గించుటకు, లేక భాగనిర్ణయము చేయుటకు వేయు దావా;

(8) లఘు వ్యాజ్య న్యాయస్థానపు న్యాయాధీశునకు, రాజ్య ప్రభుత్వము అభివ్యక్తముగా ఆ విషయమున అధికారితను వినియోగించుటకు ప్రాధికారము ఒసగి యున్ననే తప్ప, ఇంటిఅద్దె కానట్టి ఇతర భాటకమును రాబట్టుకొనుటకు వేయు దావా;

(9) భూమి శిస్తునిర్ధారణ చేయబడు దాయిత్వమునకు సంబంధించిన దావా;

(10) పెరుపును అవరోధించుటకు వేయు దావా;

(11) స్థిరాస్తికి ఏదేని ఇతర హక్కును లేక స్థిరాస్తియందు ఏదేని ఇతర హితమును నిర్ధారణ చేయుటకు లేక అమలుపరచుటకు వేయు దావా;

(12) ఒక పదవి యొక్క కృత్యములను నిర్వహించుటకు అనన్యమైన లేక నియత కాలికముగా ఆవర్తించు హక్కును నిరూపించుటకై వేయు దావాతో సహా వంశపారంపర్య పదవిని లేక అందలి హితమును స్వాధీనము చేసికొనుటకు వేయు దావా;

(13) క్రమముగా మాలికానా అనియు హక్ అనియు పిలువబడే బత్తెములను, లేక ఫీజులను, లేక స్థిరాస్తిలో లేదా వంశపారంపర్య పదవిలో లేదా పవిత్ర స్థలములో లేదా ఇతర మతసంబంధమైన సంస్థలో ఒక వ్యక్తికి గల హితమును బట్టి అతనికి చెల్లించవలసిన సెస్సులను లేక బకాయిలను రాబట్టుకొనుటకు వేయు దావా;

1870 లోని 10వ చట్టము. (14) భూమి అర్జన చట్టము, 1870 క్రింద నష్టపరిహారము చెల్లింపబడిన వ్యక్తినుండి ఆ నష్టపరిహారపు మొత్తమునంతటిని గాని అందలి ఏదేని భాగమును గాని రాబట్టు కొనుటకు వేయు దావా;

(15) కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తన కొరకు లేక రద్దు కొరకు వేయు దావా;

(16) ఒక పత్రమును సరిదిద్దుటకు లేక రద్దు వేయుటకు వేయు దావా;

(17) వ్యాదేశమును పొందుటకు వేయు దావా;

(18) ట్రస్టు భంగమువలన కలిగిన నష్టమును మృతుడైన ట్రస్టీయొక్క సాధారణ సంపదనుండి ఇప్పించుమని వేయు దావాతో, మృతుడైన ట్రస్టీయొక్క సంపదపై అభిదాయపు క్లెయిమును అమలు చేయించుటకు సహ-ట్రస్టీ వేయు దావాతో సహా, ట్రస్టుకు సంబంధించి వేయు దావా;

1882 లోని 14వ చట్టము. (19) సివిలు ప్రక్రియా స్మృతి, 1882 యొక్క 283వ పరిచ్ఛేదము, లేక 332వ పరిచ్ఛేదము క్రింద వేయబడిన దావా కానట్టిదై ప్రఖ్యానాత్మక డిక్రీ కొరకు వేయు దావా;

1882 లోని 14వ చట్టము. (20) సివిలు ప్రక్రియా స్మృతి, 1882 యొక్క 283వ పరిచ్ఛేదము, లేక 332వ పరిచ్ఛేదము క్రింద వేయు దావా;

(21) ఒక న్యాయస్థానము లేదా రెవిన్యూ ప్రాధికారిచేసిన ఉత్తర్వును, లేక ఒక న్యాయస్థానము లేదా రెవిన్యూ ప్రాధికారి లేదా సంరక్షకుడు చేసిన విక్రయము, పెట్టిన తాకట్టు, ఇచ్చిన లీజు, లేక చేసిన యితర అంతరణను త్రోసిపుచ్చుటకు వేయు దావా;

(22) వాది ఉన్మత్తుడుగా ఉన్నప్పుడు, హస్తాంతరణ చేసిన ఆస్తి కొరకు వేయు దావా;

(23) న్యాయస్థానము యొక్క లేక న్యాయిక హోదాలో వ్యవహరించుచున్న వ్యక్తియొక్క నిర్ణయమును, డిక్రీని, లేక ఉత్తరువును మార్చుటకు లేక త్రోసి పుచ్చుటకు వేయు దావా;

(24) అధినిర్ణయమును సవాలుచేయుటకు వేయు దావా;

1882 లోని 14వ చట్టము (25) సివిలు ప్రక్రియా స్మృతి, 1882 లో నిర్వచింపబడిన ప్రకారము విదేశీ తీర్పు, లేక భారత దేశములో పొందిన తీర్పు ఆధారముగా వేయు దావా;

(26) సివిలు ప్రక్రియా స్మృతి, 1882 యొక్క 295వ పరిచ్ఛేదము క్రింద అనుచితముగా పంచి పెట్టబడిన ఆస్తులను తప్పనిసరిగ వాపసు చేయించుకొనుటకు వేయు దావా;

(27) ఎవరేని నిర్వాహకుడుగాని వ్యవహారకుడు గాని ఎవరికి అనురిక్థమును చెల్లించినాడో లేక సంపత్తులను పంచిపెట్టినాడో ఆ వ్యక్తిచే దానిని తప్పనిసరిగా వాపసు చేయించుటక్కై భారత ఉత్తరాధికార చట్టము, 1865 యొక్క 320వ పరిచ్ఛేదము, లేక 321వ పరిచ్ఛేదము క్రింద లేదా ప్రొబేటు మరియు వ్యవహారణాధికార చట్టము, 1881 యొక్క 139వ పరిచ్ఛేదము, లేక 140వ పరిచ్ఛేదము క్రింద వేయు దావా; 1865 లోని 10వ చట్టము. 1881 లోని 5వ చట్టము.

(28) మరణ శాసనకర్తచే వీలునామా ద్వారా ఈయబడిన అనురిక్థము కొరకు గాని యావత్తు అవశిష్టము లేదా అందలి వాటా కొరకు గాని మరణ శాసన రహిత మృతుని యావదాస్తి లేదా అందలి వాటాకొరకు గాని వేయు దావా;

(29) ఈ క్రింది వాటిక్కై, అనగా —

(ఏ) ఒక భాగస్వామ్యము యొక్క విఘటన కొరకు లేక భాగస్వామ్యము విఘటితమైన తరువాత దాని వర్తకమును పరిసమాపనము చేయుట కొరకు;

(బీ) భాగస్వామ్యపు వ్యవహారముల లెక్కలను తేల్చుటకొరకు, లేక

(సీ) పక్షకారులు గాని, వారి ఏజెంట్లు గాని భాగస్వామ్యపు ఆదాయ, వ్యయ లెక్క యందలి శేషమును తేల్చుకొనియున్ననే తప్ప, భాగస్వామ్యపు లెక్క బాకీ కొరకు

వేయు దావా;

(30) ఆస్తి లెక్కతేల్చుట కొరకు మరియు డిక్రీ క్రింద దానిని తగురీతిగా నిర్వహించుట కొరకు వేయు దావా;

(31) తాకట్టు తీరిన తరువాత తాకట్టుదారు అధికముగా వసూలుచేసిన మొత్తమును తిరిగి రాబట్టుకొనుటకు తాకట్టుకర్త వేయు దావా మరియు వాడికి చెందిన స్థిరాస్తి నుండి ప్రతివాది అక్రమముగా పొందిన లాభముల కొరకు వాది వేయు దావాతో సహా లెక్క తేల్చుట కొరకు వేయు ఏదేని ఇతర దావా;

(32) సాధారణ సగటు నష్టము కొరకు లేక మునిగెడు నౌక నుండి సరుకును కాపాడుటక్కైన ఖర్చు కొరకు వేయు దావా;

(33) ఓడలు ఢీకొనుటకు సంబంధించిన నష్టపరిహారము కొరకు వేయు దావా;

(34) ఒక భీమా పాలసీ పైనగాని, అట్టి ఏదేని పాలసీ క్రింద చెల్లించిన ఏదేని ప్రీమియమును తిరిగి రాబట్టుకొనుటకు గాని వేయు దావా;

(35) ఈ క్రింది వాటి విషయమున అనగా —

(ఏ) చర్యాయోగ్య దోషము వలన ఒక వ్యక్తి మరణించగా కలిగిన నష్టము కొరకు;

(బీ) అక్రమముగా అరెస్టు చేసినందుకు, అవరోధించినందుకు లేక పరిరోధించినందుకు;

(సీ) విద్వేషపూర్వక అభియోగము చేసినందుకు;

(డీ) నిందా లేఖనమునకు;

(ఈ) అపనింద వేసినందుకు;

(ఎఫ్) వ్యభిచరించినందుకు లేక ప్రలోభ పెట్టినందుకు;

(జీ) నిశ్చితార్థ భంగమునకు లేక వివాహ వాగ్దాన భంగమునకు;

(హెచ్) వాదితో ఒక వ్యక్తి చేసికొనిన కాంట్రాక్టును భంగము చేయుమని అతనిని ప్రేరేపించినందుకు;

(ఐ) అనుభోగ హక్కుకు ఆటంకము కలిగించినందుకు లేక జలమార్గమును మళ్లించినందుకు;

(ఐఐ) భారత శిక్షా స్మృతి యొక్క 17వ అధ్యాయము క్రింద శిక్షార్హమగు అపరాధమైన, లేక సదరు స్మృతి యొక్క 4వ అధ్యాయము లోని నిబంధనలు లేకుండినచో శిక్షార్హమగు అపరాధమై యుండెడి కార్యమును చేసినందుకు;

1860 లోని 45వ చట్టము.

(జే) శాసనవిరుద్ధమైన, అనుచితమైన లేక అత్యధికమైన కరస్థము, జప్తు లేక సోదా చేసినందుకు, లేదా ఏదేని కరస్థము, సోదా, లేక శాసనిక ఆదేశికను శాసనవిరుద్ధముగా, లేక అనుచితముగా అమలు జరుపుటలో చేసిన అక్రమ ప్రవేశమునకు, లేక కలిగించిన చెరుపునకు,

1882 లోని 14వ చట్టము.

(కే) సివిలు ప్రక్రియా స్మృతి, 1882* యొక్క 34వ అధ్యాయము క్రింద అనుచితముగా అరెస్టు చేసినందుకు లేక ఆ స్మృతి యొక్క 35వ అధ్యాయము క్రింద అక్రమముగా పొందిన వ్యాదేశము యొక్క జారీ విషయమున, లేక

(ఎల్) ఈ ఖండము యొక్క పై ఉప-ఖండములలో నిర్దిష్టపరచని ఏదేని కేసులో శారీరక హాని కలిగినందుకు;

నష్టపరిహారమునకై వేయు దావాలు.

(36) మహమ్మదీయునిచే అప్పటికప్పుడు ఇవ్వవలసిన (ముఅజ్జల్) లేక వాయిదా వేయబడిన (ముఅజ్జల్) మెహర్ కొరకు వేయు దావా;

(37) దాంపత్య హక్కుల పునః స్థాపనకొరకు, మైనరు అభిరక్షకొరకు, లేక విడాకులకొరకు వేయు దావా;

(38) భరణ-పోషణకు సంబంధించిన దావా;

(39) ఒక గ్రామ సమాజ ప్రతినిధికి లేక అతని వారసునికి లేక యితర ఉత్తర హక్కుదారుకు చెల్లించవలసిన భూమిశిస్తు బకాయిలు, గ్రామ-వ్యయము, లేక ఇతర మొత్తముల కొరకు వేయు దావా;

(40) గ్రామ సమాజ ప్రతినిధిచే గాని, అతని వారసునిచే గాని, ఇతర ఉత్తర హక్కుదారుచే గాని భూమిశిస్తు, గ్రామ వ్యయములు మరియు ఇతర మొత్తములు చెల్లింపబడిన మీదట, అతడు చెల్లింపవలసిన లాభముల కొరకు వేయు దావా;

(41) ఉమ్మడి ఆస్తిలో ఒక వాటాదారు తాను చెల్లించిన డబ్బు విషయమున తన సహ వాటాదారు నుండి రావలసిన అభిదాయము కొరకు, లేదా ఉమ్మడి ఆస్తి యొక్క మేనేజరు, లేక అవిభక్త కుటుంబము యొక్క సభ్యుడు ఆ ఆస్తి లేక కుటుంబము బాపతున తాను చేసిన చెల్లింపు విషయమున అభిదాయము కొరకు వేయు దావా;

(42) స్థిరాస్తి యొక్క అనేక సంయుక్త తాకట్టుకర్తలలో ఒకరు, తాకట్టు పెట్టబడిన ఆస్తిని విమోచనము చేయుటకై తాను చెల్లించిన డబ్బు విషయమున అభిదాయము కొరకు వేయు దావా;

---

* ఇపుడు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908 లో 5వది) లోని అనుసూచి-I లో వరసగా గల 38, 39 ఉత్తరువులను మరియు 95వ పరిచ్ఛేదమును చూడుడు.

(43) భూమిశిస్తు బకాయి విషయమున లేక భూమిశిస్తు బకాయిగ వసూలు చేయదగు అధ్యర్థన విషయమ్మున రెవిన్యూ ప్రాధికారి చేసిన క్రయము తీరుదలకు నిరసన తెల్పుచు చెల్లించిన మొత్తమును రాబట్టుకొనుటకై ప్రభుత్వముపై వేయు దావా;

(43-ఏ) భారత శిక్షా స్మృతి యొక్క 17వ అధ్యాయము క్రింద శిక్షార్హమగు 1860 లోని అపరాధమైన లేక సదరు స్మృతి యొక్క 4వ అధ్యాయము లోని నిబంధనలు లేకుండినచో 45వ చట్టము అట్లు శిక్షార్హమగు అపరాధమై యుండెడి కార్యమును చేయుట ద్వారా పొందిన ఆస్తిని రాబట్టుకొనుటకు వేయు దావా;

(44) తత్ సమయమున అమలునందున్న ఏదేని అనుశాసనము కల్పించిన అడ్డంకివలన లఘు వ్యాజ్య న్యాయస్థానము సంజ్ఞానము చేయరానట్టి దావా.